# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం
18.03.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి





## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

**8074124190**
**9618616110**




## మానసాని కృష్ణా రెడ్డి

## వాస్తవం,జనోదయ

## తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు



వాస్తవం

# రేవంత్‌కు వేమూరి డప్పు

- జూబ్లీహిల్స్ గెలుపు క్రెడిట్ మొత్తం సీఎం ఖాతాలో
- బీఆర్ఎస్ ఓటమిలో చంద్రబాబు పాత్ర అంట
- సీఎం రేవంత్ సార్..రాధాకృష్ణ భజనతో భద్రం
- నిజాలు కప్పిపుచ్చుడు..ఆకాశానికెత్తుడే
- 365 రోజులు బాబు భజన..జగన్ ద్వేషం
- ఇదే వేమూరి వారి నిఖార్సయిన జర్నలిజం

కె.ఆర్ ఉన్నమాట

## గెలుపు క్రెడిట్ నవీన్‌దే

7

**Manasani Krishna Reddy**

# వేములవాడలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటన





## శ్రీ భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

వాస్తవం : వేములవాడ

వేములవాడ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పర్యటించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి రాజన్నకు కోడెమొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి వేములవాడ ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అధికారులు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బద్ది పోచమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ చంద్రయ్య, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ, ఎడ్ల శివసాయి, వేద పండితులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీకి ప్రత్యేక అధికారులు



## నియమించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల పక్కాగా నిర్వహణకు అలాగే వసతులు పరిశీలించేందుకు, మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తినేందుకు ప్రత్యేక అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నియమించారు. జిల్లాలోని ఆయా మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ చేస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని, ఆయా హాస్టల్లో కనీస వసతులు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అధికారులుగా వివిధ శాఖల అధికారులను నియమించారు. సోమవారం నుంచి మొదలు ఆదివారం వరకు ఒక్కో అధికారి ఒక్కో రోజున తమకు కేటాయించిన రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి దాన్ని నాణ్యతను, కనీస వసతులు పరిశీలించనున్నారు.

# ఆరుగ్యారంటీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

## తహసిల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి



వాస్తవం : వేములవాడ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపిస్తూ వేములవాడ పట్టణ బిజెపి నాయకులు విమర్శించారు. ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు అందించాలని కోరుతూ మల్లవరం తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం రేగుల రాజ్ కుమార్, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, వివేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిండు అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని అవమానించి బహిష్కరించి వెళ్లిన ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భారతదేశంలో నివసించాలంటే జాతీయగీతం వందేమాతర గీతం ఆలపించాల్సిందేనని హెచ్చరించారు.

# సముద్రాలలో చేతిపంపుల రిపేర్లు

## చేపిస్తున్న గ్రామ సర్పంచ్ అట్లా శ్రీనివాస్, ఉప సర్పంచ్ చింతకింది సింగరయ్య, పాలకవర్గసభ్యులు



వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో గత రెండు మూడు సంవత్సరాల నుండి ఖరాబైన చేతిపంపు బోరింగులను ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నీటి కొరత లేకుండా చూడాలనే సంకల్పంతో నాలుగు రోజుల నుండి గ్రామములో చేతి పంపు బోర్లను గ్రామ సర్పంచ్ అట్ల శ్రీనివాస్ ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య, పాలకవర్గ సభ్యులు ఉప్పరపల్లి శ్రీనివాస్, దానవేణి లత, పూల పద్మ, పిల్లి సతీష్, గట్టు శ్రీనివాస్, వేముల విజయ, బైరి మానస, పిల్లి రజిని, కాని శెట్టి వీరన్న, శివరాత్రి ఎల్లం, వేల్పుల శ్రీనివాసు, లు కలసి గ్రామములో 11 చేతి పంపు బోర్లను రిపేర్లు చేపించినారు. మిగిలిపోయిన మూడు నాలుగు చేతిపంపులను కూడా త్వరలో మంచిగా చేయిస్తానని గ్రామ సర్పంచ్ అట్ల శ్రీనివాస్ మంగళవారం రోజున వాస్తవం న్యూస్తుడేకు తెలియజేశారు. ఒకదాని తర్వాత ఒక పని చేపిస్తూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. అంతేకాకుండా బావి మోటర్లు కాలిపోతే కూడా ఎప్పటికప్పుడు మంచిగా చేపిచ్చి ప్రజలకు నీటి సౌకర్యం ఉండాలని ఎప్పటికప్పుడు తక్షణమే పని చేపిస్తున్నానని తెలిపినారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99లోపారిశుధ్య స్పెషల్ డ్రైవ్

క్షేత్రస్థాయిలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ పర్యవేక్షణ

పట్టణ రూపురేఖలు మారుస్తాం

వేములవాడ చైర్మన్ పుల్కం రాజు

మురికి కాల్వల పూడికతీత పనుల పరిశీలన

వార్డు ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యత

పారిశుధ్య పనుల పరిశీలనలో కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణతో కలిసి రాజు స్వయంగా పర్యవేక్షించారు. వార్డులోని మురికి కాల్వలను శుభ్రం చేసే పనులను పరిశీలించి, కార్మికులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ.....ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణలో వేములవాడ పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఎక్కడ మురుగు నీరు నిలవకుండా, దోమల వ్యాప్తి జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.?అనంతరం స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ మాట్లాడుతూ.. 25వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వార్డులోని ప్రతి వీధిలో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడటమే తమ ప్రాధాన్యత అని, మురుగు కాల్వల పూడికతీత పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రజాపాలనలో భాగంగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విశిష్టతను గమనిస్తే, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, క్షేత్రస్థాయి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ ప్రణాళికను రూపొందించింది. వేములవాడ పట్టణం ఈ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ రాజు ఆకాంక్షించారు.

వాస్తవం



# 11వ వార్డులో స్వచ్ఛతకు ముందడుగు...చెత్త బుట్టల పంపిణీ

**తడి, పొడి, హానికర చెత్త వేరు చేయడంపై అవగాహన**
**99 రోజుల ప్రణాళికలో స్వచ్ఛతకు ప్రాధాన్యం**
**లబ్ధిదారులకు బుట్టలు అందజేత**
**అధికారుల సమక్షంలో కౌన్సిలర్ భవాని కర్ణాకర్ చేతుల మీదుగా పంపిణీ**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సంగాపూర్‌లో మంగళవారం చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సమక్షంలో 11వ వార్డు కౌన్సిలర్ కొలిచెలిమ భవాని కర్ణాకర్, మాజీ సర్పంచ్ కొలిచెలిమ స్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు తడి, పొడి, హానికర చెత్త వేరు చేయడానికి ప్రత్యేక బుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ చెత్తను వర్గీకరించడం ద్వారా పట్టణ స్వచ్ఛతను మెరుగుపరచవచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గజ్వేల్ కోసం ప్రజల సహకారం కీలకమని, ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తడి చెత్త బుట్టలో ఆహార అవశేషాలు, పొడి చెత్త బుట్టలో ప్లాస్టిక్, కాగితం, హానికర చెత్త బుట్టలో మెడికల్, రసాయన వ్యర్థాలను వేర్వేరుగా ఇవ్వాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరణ



వాస్తవం : కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా పి. గోపాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల అధ్యాపకులు నూతన ప్రిన్సిపాల్ కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కొడిమ్యాల మండలం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధ్యాపకుల సహకారంతో జూనియర్ కళాశాల సమగ్ర అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ బాధ్యులు ఆంజనేయరావు, మహేంద్ర కుమార్, సత్యనారాయణ,శశిధర్ శర్మ, శివరామకృష్ణ, జగిత్యాల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వేణు, కళాశాల అధ్యాపకులు జయపాల్, ప్రమోద్, బాలకృష్ణ, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, నర్సయ్య, సుమన్, భాస్కర్, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**బక్కి వెంకటయ్య పర్యటన**
**ప్రకటన విడుదల చేసిన ఐటీడీఏ పీవో బి.రాహుల్**



వాస్తవం : భద్రాచలం

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈనెల 18 నుండి 20 వరకు మూడు రోజులపాటు భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.బుధ వారం నాడు మధ్యాహ్నం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుంటా రని అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియ మును సందర్శించి ఐటీసీలో రాత్రి బస చేసి 19నాడు ఉద యం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానములో ప్రత్యే క పూజలు నిర్వహించి పాపికొండల సందర్శనకు బయలు దేరి వెళ్లి పాపి కొండల సందర్శన అనంతరం తిరిగి రాత్రి ఐటిసిలో బస చే సి 20వ తారీకు నాడు ఉదయం హైదరా బాదుకు బయలుదే రి వెళ్తారని ఆయన అన్నారు.

# ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం



వాస్తవం : మాడుగులపల్లి

మండల పరిధిలోని పాములపాడు పి హెచ్ సి హాస్పిటల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐదుగురు ప్రముఖ నిపుణ వైద్యులచే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య ఉప సర్పంచ్ ఎల్క మాధవరెడ్డి మరియు పాలకవర్గాన్ని ఆహ్వానించి వారిచేత రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ వైద్య శిబిరానికి సంబంధించి డాక్టర్లు రకరకాల చెవి, ముక్కు,గొంతు, పళ్ల నొప్పి కంటిచూపు, గర్భాశయం, ఎముకలు, కీళ్ల నొప్పులకు పరీక్ష నిర్వహించారు అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. సత్యనారాయణ, డాక్టర్ పి ప్రశాంత్ బాబు, రంగమ్మ,గురుస్వామి, వెంకన్న, పియాజుద్దీన్,రాములమ్మ, లక్ష్మీనారాయణ,జీరత్ జాహన్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్త జన సముద్రంలో కణ కణ మండే నిప్పుల గుండంలో శూలధారణతో నూకంబిక అమ్మవారి జాతర

**ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు**



వాస్తవం రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలో నేటితో అంగరంగ వైభవంగా జనం మధ్యలో దేహం నిండా, నాలుకపై పదునైన ఇనుప శూలాలతో, కణ కణ మండే నిప్పు అగ్నిగుండంలో ప్రవేశం చేసి నూ కాంబిక అమ్మవారి జాతర ముగింపు జరగడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు మాట్లాడుతూ కాందిశీకుల, గ్రామ కుల దైవం అయినటువంటి నూకాంబిక అమ్మవారి జాతర ప్రతిఏటా ఉగాదికి ముందు అమ్మవారి జాతరను జరపడం ఆనవాయితీ అని అన్ని జాతర్ల కంటే ఈ జాతర ఒక ప్రత్యేకత అని బర్మా శ్రీలంక కంధీశికుల భక్తి నిష్ఠ మూలాధారణ ఒకటైతే జాతర రోజు భక్తులు వాళ్ళ దేహం నిండా పదునైన ఆయుధాలు ఒళ్ళు గగ్గుర పొడిచే సన్నివేశాలు మూలాధారణ స్వాములు అమ్మవారి ఘటిక బోనాలను నెత్తిన పెట్టుకొని చేతుల పట్టుకొని డప్పు వాయిద్యాల మధ్య దేహం నిండా ఇనుప చువ్వలు గుచ్చుకొని, రెండు ముఖం బుగ్గలను నోటి మధ్య నుంచి ఇనుప చువ్వలు గుచ్చుకొని మూల ధారణ స్వాముల పూనకం, నృత్యాలతో టి టి ఎస్ అంతర్గాం గ్రామం కాలనీలా నుండి ర్యాలీగా బయలుదేరి నూకాంబిక అమ్మవారి దేవాలయం వరకు చేరుకొని ఆలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి కణకణ మండే నిప్పుల గుండంలో మాలాధారణ వేసుకున్న స్వాములు నడకతో అగ్నిగుండ ప్రవేశం చేసి అమ్మవారికి బోనాలతో, కొబ్బరికాయలు కొట్టి మాల ఆదరణ అమ్మ వారి ఆలయ సన్నిధిలో తీసి వేసి అమ్మ వారి జాతరను ముగింపు చేయడం జరుగుతుందని, ఈ జా తరకు గ్రామం, మండలం, అన్ని రాష్ట్రాలు, దేశాలలో ఉన్న బర్మా శ్రీలంక కంధీశికుల కుటుంబాలు అధిక సంఖ్యలో రా వడం జరుగుతుందని కావున భక్తులు, ప్రజలు అధిక సంఖ్య లో అమ్మవారి జాతర లో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు తెలిపారు.



# ఘనంగా భక్తాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవం





వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశంపల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా శివపార్వతుల కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతం, హోమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.వేద మంత్రోచ్ఛారణల మధ్య శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.సత్యనారాయణ స్వామి వ్రతం, హోమం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యశోద, మాజీ ఎంపీపీ ధారా వరలక్ష్మి సత్యం, దౌల్తాబాద్ సర్పంచ్ అనురాధ రమేష్, ఉపసర్పంచ్ బాలకృష్ణ, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల డైరీ ఆవిష్కరణ

వాస్తవం : దౌల్తాబాద్

తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం దౌల్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం రూపొందించిన డైరీని దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జల కనకరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రతిభా పరీక్షలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అలాగే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం రూపొందించిన డైరీని పరిశీలించి, ఉపాధ్యాయుల అవసరాలకు అనుగుణంగా సమగ్రంగా రూపొందించారని కొనియాడారు. డైరీలో అకాడమిక్ స్టాండర్డ్స్, పాఠ్య ప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు



పొందుపరచడం ద్వారా ఉపాధ్యాయులకు బోధనలో మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం కార్యదర్శి ఎన్. కిషన్ రెడ్డి, మండల సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు జంపన్న, ఉపాధ్యాయులు సత్యనారాయణ, బాల్ రెడ్డి, రాజు, దశరథం, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతు నేస్తం

## వ్యవసాయంపై వీడియో కాన్ఫరెన్స్

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ తో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్) ప్రకృతి వ్యవసాయం పై అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతు నేస్తం కార్యక్రమం లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకృతి వ్యవసాయం గురించి క్లుప్తంగా వివరించారు. ఇందులో భాగంగా చందుర్తి మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లో ఎంపిక చేసిన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం పైన దృష్టి సారించాలని, రసాయనాలను తగ్గించి సహజంగా ఉపయో



గించే జీవామృతం, బీజామృతం, ఆవు పేడ, ఆవు మూత్రం వంటి సహజ ఎరువులను వాడుకోవాలని సూచించారు. ఇందుకు గాను 125 మంది రైతులకు భూసార పరీక్షల కార్డులు, ప్రకృతి వ్యవసాయం సమాచార కిట్స్, క్యాలెండర్ లను అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ ప్రవీణ్, బిఆర్ సి ఆదర్శ్ కృషి సఖీలు అనూష, గంగాజల, రైతులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో కాంగ్రెస్ ఫెయిల్

**రెండేళ్లలోనే బయటపడిన కాంగ్రెస్ అసలుస్వరూపం**

**గజ్వేల్‌లో బీజేపీ ఆందోళన**

**ఇంచార్జ్ ఎమ్మార్వో భాస్కర్‌కు వినతి పత్రం అందజేత**

**గజ్వేల్ బిజెపి నాయకులు**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీజేపీ నాయకులు విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణ, మండల బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి, ఇంచార్జ్ ఎమ్మార్వో భాస్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ… కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కీలక హామీల అమలులో పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేల సహాయం, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల భృతి, మహిళలకు నెలకు రూ.2,500, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ పాఠశాలలు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.4,000 పెన్షన్లు, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలు కాలేదని విమర్శించారు. అదేవిధంగా యువతకు




జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, భూ సమస్యల పరిష్కారం వంటి హామీలు కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పై నమ్మకం పెట్టుకున్న ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని, మిగిలిన రోజుల్లో కూడా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, కుడిక్యాల రాములు, బీజేపీ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, దాతర్‌పల్లి సర్పంచ్ బాసురాజు, ఉప సర్పంచ్ బారు అరవింద్, మన్నె శేఖర్, చెప్యాల వెంకట్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్, మన్నెం శశిధర్ రెడ్డి, నాగు ముదిరాజ్, తలారి రాజు, పేర్ల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సల్ల శ్రీనివాస్, శ్రీరామ్ కృష్ణ, కాశమైన సందీప్ కుమార్, కోల్పుల హనుమంత్, శ్రీనివాస్ చారి, సిలువేరు కుంకుమ రాణి, భక్త మాల, అన్నపూర్ణ, కాళ్ల సాయి, ఎల్ల మధు, ఎల్ల బాబు, శ్రీనివాస్, పవన్ కుమార్, జోడు ప్రకాశ్, గోపాల్, దయాకర్ రెడ్డి, పిట్ల శ్రీనివాస్, వంజరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ సైనికులు డాక్టర్ పెరుక రాజుకు పురస్కారం ప్రదానం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ సైనికులు, మై గిఫ్ట్ సేవా సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషా వేత్త డాక్టర్ పెరుక రాజు సాహితీ కళా సేవా పురస్కారం -- 2026కు ఎంపికయ్యారు. హైదరాబాద్ లో ఉగాది సంబరాల సందర్భంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ పెరుక రాజు కి పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, తెలంగాణ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆదినారాయణ, ఆది లీల వ్యవస్థాపక అధ్యక్షులు స్వప్న, కిశోర్, రవి, జిందం అశోక్, రజిత, తదితర ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు. చిన్నారులు, కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులను అలరించాయి.

# అనారోగ్యంతో వ్యక్తి అకాల మరణం

వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుషాపూర్ గ్రామపంచాయతీకి చెందిన సోదరి మల్లయ్య (45) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్న ఆయన మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్య, చిన్నపిల్లలు అనాధలుగా మారి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. కుటుంబానికి స్థిరమైన ఆదాయం లేకపోవడంతో వారి జీవనం కష్టసాధ్యంగా మారింది. చిన్నపిల్లల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పేదరికంలో ఉన్న ఈ కుటుంబానికి ఎలాంటి ఆధారం లేకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో దాతలు, సహృదయులు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామపంచాయతీ సర్పంచ్ సోదరి కల్పన దేవయ్య విజ్ఞప్తి చేశారు. అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తే ఈ కష్టకాలంలో కుటుంబానికి కొంత భరోసా కలుగుతుందని ఆమె తెలిపారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్గా హ్యాట్రిక్సాధించిన జావీద్‌కు ఘన స్వాగతం



వాస్తవం : అందోల్

తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ గా మూడవ సారి ఘన విజయం సాధించిన ప్రముఖ న్యాయవాది జోగిపేట వాస్తవ్యులు మిత్రులు ఎ. జావిద్ కీ జోగిపేట లో మిత్రులుఘనంగా స్వాగతం పలికారు. బార్ కౌన్సిల్ మెంబర్ గా హాట్రిక్ విజయం సాధించి జోగిపేట పట్టణం కు విచ్చేసిన సంధర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికినారు. బాణసంచా కాల్చి ఆయనను శాలువాలు పుష్పగుచ్ఛాలతో సత్కరించినారు ఈ సందర్భంగా జోగిపేట పేరు కు వన్నె తెచ్చారు అని ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ప్రముఖులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఎ.రాంబాబు, ఖాజా పాషా, జహంగీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, దాసరి దుర్గేశ్, నాజిర్, హర్షత్, మాబూద్ ఖాన్, జిషాన్, అలిషా ఖాన్ పాల్గొన్నారు.

# బాలికల భద్రతపై అవగాహన కల్పించిన షీటీం

వాస్తవం : చందర్తి

చందర్తి మండలం సానుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, అమ్మాయిలకు, వారిపై జరుగుతున్న అకృత్యాలు, నేరాల పట్ల షీటీం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా షీటీమ్ శ్రీలత మాట్లాడుతూ....అపరిచితులు ఇచ్చే వస్తువులు, తినుభండారాలు తీసుకోకూడదని, అనుమానాస్పద వ్యక్తులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త గా ఉండదం, అనుమానాస్పద వస్తువులు కనిపించినచో పెద్దవారికి తెలియజేయడం, అమ్మాయిల పట్ల దురుసుగా, లేదా అసభ్యంగా ప్రవర్తించినా, బ్యాడ్ టచ్ చేసినా వెంటనే 1098 నెంబర్ కి కాల్ చేసినట్లయితే, పోలీస్ వారు తక్షణమే రక్షణ కల్పిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్రియ, నవ్య, మాదవి, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే మండలం లోని లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో షీటీమ్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 871 26 56425 కు ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా





గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. సోషల్ మీడియా లో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల,రవి,సిబ్బంది శ్రీలత, ప్రియాంక,శ్రీనివాస్‌తో పాటు పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ,ఉపాధ్యాయుల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకళాకారుల హామీలను ప్రకటించాలి

### ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి

వాస్తవం : వేములవాడ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమ కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అసెంబ్లీ సమావేశంలో ప్రకటించాలని ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి కోరారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో యెల్ల పోశెట్టి మాట్లాడుతూ..రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ సూచన మేరకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు లను కోరారు. అసెంబ్లీ సమావేశంలో ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ.ఈ సమావేశంలో ఉద్యమ కళాకారుల ఉత్తర తెలంగాణ కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు, వెన్నమల్ల వెంకటేష్, పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో సూడి గేదె మృతి

### తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫారం, మూగజీవాల పాలిట మృత్యు శయ్యగా మారిన వైనం

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుర్ర శ్రావణ్ అనే రైతుకు చెందిన గేదె ప్రమాదవశాత్తు కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి మృత్యు వాత పడింది. గ్రామస్తులు హుటా హుటిన సంఘటన విషయం కరెంటు సిబ్బందికి తెలియజేశారు. విద్యుత్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించి,పై అధికారికి తెలియజేశారు. ఈ సందర్భంగా.. గేదె యజమాని శ్రావణ్ ను మా వాస్తవం ప్రతినిధి ప్రమాదానికి గల కారణం పై వివరణ కోరగా.. ఆయన ఇలా చెప్పుకొచ్చారు. తనకు నాలుగు పాలిచ్చే గేదెలున్నాయని ,వీటిని సాధుతూ.. వీటి పాలను అమ్ముతూ.. ఈ గేదెలపైనే ఆధారపడి కుటుంబ జీవనం కొనసాగిస్తున్న సందర్భంలో.. మేత నిమిత్తం పొలాలలోకి వెళ్ళగా ..పంట



పొలాల మధ్యలో.. అతి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫారం తగిలి, ప్రసవానికి నెల ముందే.. సూడి గేద మరణించడం బాధగా ఉందని బోరున విలపించారు. ఈ గేద విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రైతు చెప్పుకొచ్చారు. విద్యుత్తు అధికారులు వెంటనే ఈ విషయంపై స్పందించి ,ఆ రైతుకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సాయం అందేటట్లు కృషి చేసి ఆదుకోవాలని గ్రామంలోని రైతులు కోరారు.

# పీఎం విశ్వకర్మ యోజన పథకం కుల వృత్తి పేదలకు ఎంతో ఉపయోగకరం



వాస్తవం : మోత్కూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ చేతివృత్తుల వారికి ఏడు రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత 4000 వేల రూపాయలు లబ్ధి దారుల కథలో నేరుగా జమచేయడం జరిగింది నాయి బ్రాహ్మణ వృత్తికి సంబంధించి పనిముట్లు అందచేయడం జరుగుతుంది పనకబండ గ్రామ నికి చెందిన నల్లపాగుల సురేష్ రాజేశ్వరి గారికి ఇటీవల శిక్షణ పొందిన పీఎం విశ్వకర్మ కుల వృత్తి సమన్లు కిట్టు పనకబండ సర్పంచ్ లోతుకుంట రేణుక ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం మోత్కూరు బీజేపీ మండల ఉపాధ్యక్షులు గార్ల చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గౌ " శ్రీ నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు తెలుపుతూ జూఎ విశ్వకర్మ చేతివృత్తులు అంతరించి పోతున్న కల నైపుణం మళ్ళీ తిరిగి జీవం పోస్తుంది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో లోతుకుంట అనిల్ నలబోగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి





### గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్

వాస్తవం : శేర్లింగంపల్లి

గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశరాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# గ్రామ సమాఖ్య భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఇల్లంతకుంట మండలం ముస్కానిపేటలో భవన నిర్మాణ పనులు పరిశీలన



వాస్తవం : ఇల్లంతకుంట

గ్రామ సమాఖ్య భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామంలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణ పనులను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు.కావలసిన కార్మికులు, సామగ్రి సిద్ధం చేసుకోవాలని, భవన నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. మండలంలో మంజూరు అయిన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణాలు సైతం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. జన గణనలో భాగంగా ఇండ్ల గణనకు చేస్తున్న ప్రక్రియపై ఎంపీడీఓను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ, తదితరులు, సమాఖ్య గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### వేములవాడ పొడి వనరుల సేకరణ కేంద్రంలో నూతన యంత్రాల ప్రారంభం



వాస్తవం : వేములవాడ

ప్రజల సహకారంతోనే పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని, పట్టణాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేములవాడ మండలం తెట్టెకుంట శివారులో వేములవాడ మున్సిపాలిటీకి సంబంధించిన పొడి వనరుల సేకరణ కేంద్రంలో నూతనంగా సమకూర్చిన యంత్రాలను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6వ తేదీ నుంచి మున్సిపాలిటీలు, గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణాల్లో చెత్త సేకరణ, చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా చేసేందుకు పలు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.వేములవాడ మున్సిపాలిటీకి సంబంధించి ఇప్పటికే పొడి వనరుల సేకరణ కేంద్రం ఉండగా, ఇప్పుడు ఆ కేంద్రంలో ఏజెన్సీ ద్వారా నూతనంగా సమకూర్చిన యంత్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడానికి ఈ యంత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మున్సిపాలిటీ వాహనాల ద్వారా ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన పొడి చెత్తను ఈ కేంద్రానికి తీసుకువచ్చి యంత్రాల సహాయంతో ప్రాసెస్ చేసి కంపోస్ట్ తయారు చేస్తున్నామని చెప్పారు. దీనివల్ల చెత్త నిర్వహణ సక్రమంగా జరిగి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని వివరించారు.ప్రజలు తమ ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వాహనాల్లో కూడా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు కంపార్ట్మెంట్లలో సేకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్తను వేరు చేయడం వల్ల రీసైక్లింగ్ ప్రక్రియ సులభమవుతుందని, తడి చెత్త, పొడి చెత్త కలిసిపోవడం వల్ల డంపింగ్ యార్డుల్లో సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని తెలిపారు.ఈ డీఆర్సీసీ కేంద్రంలో ఒక బేలింగ్ మెషిన్, ఒక వెయిమెంట్ మెషిన్ ఏర్పాటు చేయగా, ఈ కేంద్రం 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తుందని తెలిపారు. అలాగే కంపోస్ట్ కేంద్రం కూడా 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, తూమ్ మధు, ఎల్ల శ్రీనివాస్, తోట రాజు, కాషా శ్రీనివాస్, మూడపల్లి నీలమ్మ,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్లో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే దారి కబ్జా చేసిన పట్టించుకోరా



వాస్తవం : అందోల్

గత ఎన్నో దశాబ్దాలుగా వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే దారికి అడ్డుగా నిర్మాణం చేపడుతున్న సంబంధితధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. పట్టణంలోని మంజీరా గ్రామీణ బ్యాంక్ పక్కన ఈ నిర్మాణం చేపడుతున్నారని అది వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే దారి అని ఎన్నిసార్లు చెప్పినా పని ఆపిన మళ్లీ మొదలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఈ దారి నిన్న మొన్నటిది కాదని ఎన్నో ఏళ్లుగా ఇక్కడ నుండి తిరుగుతున్నామని దీని కబ్జా చేస్తే ఎలాగాని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత పిల్లర్లు వేసి మరి కడుతుంటే అధికారులు పట్టనట్టుగా ఉన్నారని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దీన్ని ఆపేయాలని కోరుతున్నారు. లేని ఎడల కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలలో వైద్య శిబిరం



వాస్తవం : తంగళ్ళపల్లి

తంగళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య నిపుణుల ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత పర్యవేక్షించి వివరాలు సేకరించారు.ఈ శిబిరంలో వ్యాధిగ్రస్తుల వివరాలు, నేత్ర సంబంధిత, దంత పిల్లల వైద్య నిపుణులు, స్త్రీల వైద్య నిపుణులచే పరీక్షించారు. మొత్తం (255) వ్యాధిగ్రస్తులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్నేహ, తదితరులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం కనీస వేతనం కటించాలి

### జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
### సిఐటియు జిల్లా కార్యదర్శి ముశం రమేష్




వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం ఆశా వర్కర్ లకు కనీస వేతనం రూ .26 వేలు ప్రకటించాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి ముశం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మంగళవారం ఆశా వర్కర్ లు కనీస నెల వేతనం రూ. 26 వేలు ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద బీమా రూ. 50 లక్షలు ఇవ్వాలని, పెండింగ్ జీతాలు వెంటనే అందించాలని, లెప్రసీ సర్వే రద్దు చేయాలనే తదితర డిమాండ్ లతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ముశం రమేష్ మాట్లాడుతూ...ఆశా వర్కర్లు అతి తక్కువ వేతనంతో 24 గంటలు పని చేయడం జరుగుతుంది.వారికి సంబంధం లేని పని కూడా ప్రభుత్వం చేయించుకుంటూ శ్రమ దోపిడీకి గురి చేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశాలకు అమలు చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కానీ ఇంతవరకు హామీలు అమలు చేయకుండా పని భారం మాత్రం విపరీతంగా పెంచుతుంది. అధికారుల వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని,లెప్రసీ సర్వే లతో అనారోగ్యానికి గురవుతున్నారుని,టీబి పేషెంట్ ను కుటుంబ సభ్యులు ముట్టుకోవడానికి సంకోచిస్తారు. అలాంటిది వారి తెమడ. తీసుకోవచ్చు పరీక్ష చేయించాలి పరీక్ష చేయించకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తాను బెదిరింపులకు పాల్పడతారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పనులు ఆశాలతో చేయించుకుంటుంది గాని వారి సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రావడం లేదు ఈ బడ్జెట్ సమావేశంలో ఆశాల డిమాండ్ పరిష్కరించని యెడల నిరవధిక సమ్మెకు వెళ్లడానికి కూడా ఆశాల సిద్ధంగా ఉన్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆడే రజిత,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జయశీల, జిల్లా గౌరవ అధ్యక్షులు భారతి, రాణి, గాయత్రి, జమున, లత, కన్నం లత, లక్ష్మీ, సునంద, సందుపట్ల పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు వంద శాతం వసూలు చేయాలి

### పారిశుధ్య పనులు పక్కాగా చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను వంద శాతం వసూలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక అమలు, ఇంటి పన్ను వసూలు, పారిశుధ్య పనులు, నీటి సరఫరా, మున్సిపల్ బడ్జెట్, తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు, టీపీవోలు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను లక్ష్యం రూ. 6 కోట్ల 99 లక్షలు కాగా, ఇప్పటిదాకా రూ.5 కోట్ల 66 లక్షలు వసూలు అయ్యాయని, వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ.4 కోట్ల 54 లక్షలు లక్ష్యం కాగా, రూ.3 కోట్ల 18 లక్షలు వసూలు అయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు పన్నులు వసూలు చేయించాలని ఆదేశించారు. దీంతో 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. బోర్లకు మరమ్మత్తు చేయించాలని, పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. పబ్లిక్ పార్క్ ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఏబీసీ కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడి చెత్త వేరు చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతపై యాదగిరి ముదిరాజ్ ఆగ్రహం

### జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన 12 సభ్యుల కమిటీ

### బాధితులను రోడ్డున పడేసిన ప్రభుత్వం: యాదగిరి విమర్శ

### అందరికీ న్యాయం చేయాలని జాగృతి డిమాండ్




వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

వెలుగుమట్లలో భూదాన్ భూముల వివాదం నేపథ్యంలో పేదల ఇళ్ల కూల్చివేత ఘటనపై జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి బాధితులను రోడ్డున పడేసిందని ఆరోపించారు. జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన 12 మంది సభ్యులతో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీ ఖమ్మం జిల్లా వెలుగుమట్లకు వెళ్లి భూ బాధితులను కలుసుకుని వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ముందుగానే సమస్యను పరిష్కరించాల్సింది పోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత స్పందించడం దారుణమని విమర్శించారు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం చూపకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బాధితుల తరపున కల్వకుంట్ల కవిత, డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన నిరాహార దీక్షలతోనే ప్రభుత్వం కదిలిందని, లేకపోతే ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి కూడా ఉండేదే కాదని ఆరోపించారు. ఇళ్లను కూల్చివేసిన తర్వాత అదే ప్రదేశంలో 311 ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించడం ప్రభుత్వం చేసిన తప్పును అంగీకరించినట్టేనని పేర్కొన్నారు. అయితే ఇంకా 111 మంది బాధితులపై స్పష్టత లేకపోవడం అన్యాయమని, వారందరికీ వెలుగుమట్లలోనే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మొత్తం 750 మంది బాధితుల్లో కేవలం 422 మందికి మాత్రమే న్యాయం చేస్తామని చెప్పడం పట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిజ నిర్ధారణ కమిటీ పారదర్శకంగా పనిచేసి అర్హులైన బాధితులను గుర్తించి వెంటనే న్యాయం చేయాలని, కాలయాపన చర్యగా మారకూడదని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మానవత్వంతో స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం అని యాదగిరి ముదిరాజ్ హెచ్చరించారు. వెలుగుమట్ల ఘటన రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్ల పేదలపై పడుతున్న భారాన్ని స్పష్టంగా చూపించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు తక్షణ న్యాయం చేయాలని తెలిపారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

### ఉగాది కవి సమ్మేళనము



వాస్తవం : శేర్లింగంపల్లి

పరాభవం భయం వద్దు! పరాభవనామ సంవత్సరంలో అన్నీ పరాభవాలే జరుగుతాయని భయపడాల్సిన అవసరం లేదనీ, ఒక్కోసారి అవమానము కూడా ఒక బహుమానము అవుతుంది అని" హాస్యబ్రహ్మ శంకరనారాయణ అన్నారు. " పేరులో ఏముంది పెన్నిధి అని, మన్మధనామ సంవత్సరములో అందరూ మన్మధులయ్యారా? రాక్షసనామ సంవత్సరములో అందరూ రాక్షసులయ్యారా?" అని చమత్కారంగా ప్రశ్నించారు. ప్రసంగం యావత్తు ఛలోక్తులు కురిపించి హాస్యభరితం చేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల శ్రీ విశాఖ శారదాపీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని రసవత్తరంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాస్యబ్రహ్మ, పాత్రికేయులు డాక్టర్ శంకరనారాయణ విచ్చేసి ప్రసంగించారు. అతిథులుగా చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు,వి ఎస్ ఆర్ . సోమయాజులు (సాహితీ విమర్శకులు),ఆర్కిటెక్ట్ ఎండూరి సురేష్ బాబుహాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ " ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం" అని అన్నారు. " ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనోనేత్రాలతో దేనినైనా దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి" అని అన్నారు. "కవి నిత్యనూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంత ఋతువు నిత్యనూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగే టటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో కవి కూడా నిరంతరము రసాత్మకమైన తన కవితాగానంతో అందరిని ఆనంద డోలికలలో మంచెత్తుతూ హృదయాలను పరవశింపజేస్తుంటాడు" అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవి కోకిలలు 50 మంది తమ కవితా మాధుర్యాన్ని పంచిపెట్టి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాల నడుమ శాలువ, పగడీ, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటెక్ట్ ఎండూరి సురేష్ బాబుగారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి సభ్యులు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, ఉమా చంద్రశేఖర్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జనార్ధన్, జి వి. రావు, జిల్ మల్లేష్, వెంకటేశ్వర రాజు,శివరామిరెడ్డిలతో పాటు భక్తులు కూడా అధికసంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం తీర్థ, ప్రసాదాల వినిమయం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

## సీతారాం ధూళిపాళ





వాస్తవం : రాజేంద్రనగర్

ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని మణికొండ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మణికొండ శివపురి కాలనీలో పర్యటించారు. మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమంలో భాగంగా స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిసి రోడ్డు నిర్మాణ సమయంలో మ్యాన్ హోల్ల మరమ్మత్తులు సరిగా చేయకపోవడంతో మట్టితో నిండిపోయి డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. లేఅవుట్ ప్రకారం స్థానికంగా ఉన్న ఖాళీ స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటివరకు స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. ఈ ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ కోసం స్థానిక ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఈ స్థలం ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. అంతేకాకుండా రోడ్ నెంబర్ 2 జే వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ను అప్గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల తో జరుగుతున్న ప్రమాదాలను అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. శివపురి కాలనీలోని బుల్కాపూర్ నాలా చెత్తతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణరావు, శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, యాలాల కిరణ్, జయరాం, భానుచందర్, సుమనలిని, రాజేంద్రప్రసాద్, శ్రీధర్, తిరుపతి, మంజు,దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంపెనీ బస్సు అదుపుతప్పి బోల్తా



వాస్తవం : శేర్లింగంపల్లి

పదిమంది కంపెనీ కార్మికులకు స్వల్ప గాయాలు.ఫార్మా కంపెనీకి వెళ్లే మార్గమధ్యలో మియాపూర్ దాటిన తర్వాత టాటా మోటార్స్ వద్ద అదుపుతప్పి బాచుపల్లి వెళ్లే బస్సు డివైడర్ను ఢీ కొట్టి వ్యతిరేక దిశలో బోల్తా కొట్టినది. ఒక కార్మికునికి తల మీద బలమైన గాయం కాగా మిగతా పదిమందికి స్వల్ప గాయాలు అయినాయని తెలిపినారు. సమాచారం అందిన కొద్దిసేపటికే మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బాచుపల్లి నుండి మియాపూర్ వెళ్లే వాహనాలకు అంతరాయం లేకుండా చూసినారు.

# 20న జరిగే క్రికెట్ టోర్నమెంట్కి జగదీశ్వర్ గౌడ్ని ఆహ్వానించిన యలమంచి ఉదయ్ కిరణ్



వాస్తవం : శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ, రాష్ట్ర బడ్జెట్లో క్రీడా రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మియాపూర్ మెట్రో గ్రౌండ్లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా, స్థానిక యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యలమంచి ఉదయ్ కిరణ్ , నాని, అశోక్, గిరి, రత్నాచారి, నందు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## ఇంఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బిపుష్పలత




వాస్తవం : సిరిసిల్ల

రాజీ మార్గమే రాజ మార్గమని, కోర్టు కేసుల్లో ఇరుపక్షాలు రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయని ఇంఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి పుష్పలత అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు సముదాయంలో మంగళవారం రాజన్న సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి బి పుష్పలత మాట్లాడుతూ... కేసులు పరస్పర అంగీకారంతో పరిష్కారమవడం ద్వారా ప్రజలు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందుతారని తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యులు లోక్ అదాలత్లో మరిన్ని కేసులను పరిష్కారానికి పంపేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికారిక కార్యదర్శి పి లక్ష్మణాచారి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావ, న్యాయవాదులు పాల్గొన్నారు.ఈనెల 28 న నిర్వహించే లోక్ దాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హుస్నాబాద్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## మంత్రి ఆదేశాలతో ప్రారంభోత్సవం చేసిన ప్రజాప్రతినిధులు రైతులుసద్వినియోగం చేసుకోవాలనిమంత్రి పొన్నం ప్రభాకర్




వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి

మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం మంగళవారం రోజున హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న పొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మొక్కజొన్న రైతులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.మొక్కజొన్న కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి తో మాట్లాడి రైతులు పండించిన మొక్కజొన్న అమ్మకానికి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి కనీస మద్దతు ధరతో మొక్కజొన్నను కొనుగోలు చేయాలని కోరగా వెంటనే స్పందించిన సహచర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మంగళవారం రోజు నుండి మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అనుమతివ్వగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మీ, బొలిశెట్టి శివయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులతో కలిసి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నల కొనుగోలు ప్రారంభించారని అదేవిధంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే పూర్తిస్థాయిలో మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందరాదని ఒక ప్రకటనలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మున్సిపాలిటీ 6వ వార్డ్ అరేగుండెంలో రోడ్డు విస్తరణ




వాస్తవం : మోత్కూర్

మున్సిపాలిటీ 6వ వార్డ్ అరేగుండెంలో రోడ్డు విస్తరణ చేస్తానని మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గద్దం స్వప్న సోమా నర్సయ్య ప్రతి ఒక్కరు అభివృద్ధిలో తోడ్పడి సహకరిస్తే మోత్కూరు మున్సిపాలిటీ ని సస్యశ్యామల చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి మరియు వార్డ్ ఆఫీసర్ శ్రవణ్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రతికుండగానే వృద్ధురాలును చంపేసిన అధికారులు

## పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన కరువు రికార్డుల్లో పేరు మాయం.. కొత్త దరఖాస్తుకు అడ్డంకులు నేను బ్రతికే ఉన్న అయ్యా... వృద్ధురాలు ఆవేదన



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన మాదాసు నర్సవ్వ అనే వృద్ధురాలి పరిస్థితి అధికారుల బాధ్య తారాహిత్యానికి అద్దం పడుతోంది.బ్రతికుండగానే ఆమెను రికార్డుల్లో మరణించినట్లు నమోదు చేయడంతో గత మూడే ళ్లుగా ఆమెకు రావాల్సిన పింఛన్ నిలిచిపోయింది.తన గోడు ను వెళ్లబోసుకుంటూ బాధితురాలు అధికారులకు పలు మార్లు మొరపెట్టుకున్న పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడం గ మనార్హం. అధికారులు రికార్డుల్లో చేసిన తప్పిదం కారణంగా ఇప్పుడు కొత్తగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుందామన్నా సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఆన్‌లైన్ రికార్డుల్లో అసలు ఈమె పేరే కనిపించడం లేదని, దీంతో కొత్త అప్లికేష న్ పెట్టుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని బాధితు రాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.భర్త చనిపోయి చేతిలో చిల్లిగ వ్వ లేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న వృద్ధురాలి ని, ప్రభుత్వ రికార్డుల సాకుతో ఇబ్బందులకు గురి చేస్తున్నా రు. అధికారులు కాలయాపన చేయకుండా తక్షణం నర్సవ్వ పింఛన్ ను పునరుద్ధరించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన బాలుడికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన





## దండే రవి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్ట ణంలోని విద్యానగర్ కు చెందిన మర్రి శ్రావణిబి ప్రశాంత్ దంపతులు ఇటీవల హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమా దంలో దంపతులు ఇద్దరు మరణించడం జరిగింది. ఈ సందర్భంగా దండే రవి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరి అయినటువంటి అతి చిన్న వయసు గల వారి కుమారుడికి అండగా మేమున్నా మంటూ మా వంతుగా( 10)పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇంకా దాతలు ముందుకు వచ్చి వారి కుమారుడికి సహాయ, సహకారాలు అందించి ఆదుకోవాలని దండే రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండే రవి, కటం శంక ర్ గౌడ్, దాసరి మల్లయ్య, దాసరి మొగిలి, పులి శేఖర్, ఏ బిఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల ప్రీ తం, దండే యశ్వంత్ గౌడ్, కొప్పుల సుధీర్ కుమార్, ఎలు కల పల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార ప్రతినిధిగానే కాదు... ఆత్మీయ ప్రతినిధిగా ఉంటా

## నా బలం...నా కార్యకర్తలే కార్యకర్తలే పార్టీకి కీలక పాత్ర బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు





వాస్తవం : వేములవాడ

అధికార ప్రతినిధి కాదు...ఆత్మీయ ప్రతినిధిగా ఉంటానని,నా బలం...నా కార్యకర్తలే, కార్యకర్తలే పార్టీకి కీలక పాత్ర అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు వెల్లడించారు.పట్టణ లోని మంగళవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు నియమించినందుకు ఆత్మీయ సమావేశం నిర్వహించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వికాస్ రావును శాలువాలు, గజమాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ,... పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన వికాస్ రావుకు ఇలాంటి గౌరవప్ర దమైన పదవి రావడం గర్వకారణమన్నారు. ఆయన సేవలు పార్టీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని విశ్వాసం వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ.... అధికార ప్రతినిధిగా కాదు...ఆత్మీయ ప్రతినిధిగా ఉంటా అని తనపై నమ్మకం ఉంచి అధికార ప్రతినిధిగా బాధ్యత అప్పగిం చిన పార్టీ అధిష్టానానికి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచే స్తానని హామీ ఇచ్చారు. నా బలం...నా కార్యకర్తలే అంటూ కార్యకర్తలే పార్టీకి కీలక పాత్ర అని అన్నారు. కార్యకర్తగా కష్టపడి పనిచేయడం, నిబద్ధత, ప్రజల కోసం పని చేయాలనే తపన కూడా చాలా ముఖ్యం. అది కేవలం బిజెపి కార్యకర్త లకే చెందుతుంది అని ఆత్మీయ సన్మాన సభలో కార్యకర్తల్లో జోష్ నింపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరు లు పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజ్ సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110



జనోదయ



మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# స్పష్టమైన ఓటరు జాబితా కోసం బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం అవసరం





వాస్తవం : మంచిర్యాల

జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.మం గళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, త్వరలో ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి అన్ని పార్టీలు సహక రించాలని కోరారు. 2002 ఓటరు జాబితాను 2025 జాబి తాతో మ్యాపింగ్ చేసి లోపాలు లేని జాబితా సిద్ధం చేయను న్నట్లు తెలిపారు.మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లను తొలగించడంలో బూత్ స్థాయి ఏజెంట్లు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. నియమిత ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. డబుల్ ఓటు ఉన్న వారు స్వచ్ఛందంగా ఒక ఓటును తొలగించుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీని వాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల అధి కారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారి ప్రత్యేక పూజలు

బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత మాజీ కార్పొరేటర్ కౌశిక్ లత బి హరి దంపతులు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంత ర్గం గ్రామంలో నుకాంబిక అమ్మవారి పూజా కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత, మాజీ కార్పొరేటర్ కౌశిక్ లత -హరి దంపతులు పాల్గొ నడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చి నటువంటి నాయకులు కౌశికు లతబిహరి దంపతులు మాట్లాడుతూ గ్రామంలోని, మండలంలోని ప్రజలు అం దరూ కూడా సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండేలా నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు కలిగించాల ని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని బిఆర్ఎస్ పా ర్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత, మాజీ కార్పొరేటర్ కౌశిక్ లతబి హరి దంపతులు అన్నారు. ఈ కార్యక్ర మం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక నేత



మాజీ కార్పొరేటర్ కౌశిక్ లతబి హరి దంపతులు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోల సంతోష్ గౌడ్, మాజీ సర్పంచులు బండారి ప్రవీణ్ కుమార్, ధరణి రా జేష్, పెద్దంపేట ఉపసర్పంచ్ కరివేద శ్రీనివాస్ రెడ్డి, మద్దికుంట శంకర్, గాలెంకి ప్రసాద్, బండి మహేష్ గౌడ్, బండి శ్రీనివాస్, జాబు వేణు, నక్క జితేందర్, ధ రణి నరేందర్, ప్రశాంత్ గౌడ్, కంపెల్లి సంతోష్, పుట్ట శ్రీను, బత్తిని సతీష్, ఒల్లేపు మల్లేష్, పరశురాం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొట్ట పెల్లి నివాసికి డాక్టరేట్ పట్టా ప్రధానం

వాస్తవం :లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండలంలోని పొట్ట పెల్లి కె గ్రామ వా స్తవ్యులు కీ. శే. పోతుగంటి పెద్దోళ్ల రాములు-గంగవ్వ దంపతుల మూడవ కుమారుడు నరేష్ కుమార్ రాజ నీతి శాస్త్ర విభాగంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా వి శ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నా రు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. రమణ పర్య వేక్షణలో "విద్యా హక్కు చట్టం మరియు మహిళ సాధి కారత పై దాని ప్రభావం" అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు గాను ఉస్మానియా యూని వర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. నరేష్ కుమార్ ప్రస్తుతం నిర్మల్ మరియు మంచిర్యాల్ జిల్లాలలో జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యునిగా విధులు నిర్వహిస్తున్నారు. పి హెచ్ డి



పరిశోధనలో తనకు సహకరించిన గురువులు, ప్రొఫెస ర్లు, స్నేహితులు, బంధువులు మరియు కుటుంబ స భ్యులకు డాక్టర్ నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజే శారు. సాధారణ ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమైన తన విద్యా ప్రస్థానం నేడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందడం విశేషం. ఈ సంద ర్భంగా గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతుపై దాడి

ఫర్టిలైజర్ షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

గజ్వేల్ డివిజన్ కన్వీనర్ మొగుళ్ల రాజు

యూరియా కోసం వెళ్లిన రైతుపై దాడి

షరతులతో విక్రయాలు

లైసెన్స్ రద్దు, కేసులు నమోదు చేయాలి


వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రైతుపై దాడికి పాల్ప డిన ఫర్టిలైజర్ షాప్ యజమాని, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, షాప్ లైసెన్సును రద్దు చేయాలని రైతు సంఘం గజ్వేల్ డివిజన్ కన్వీనర్ మొ గుళ్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీ వో కార్యాలయంలో వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొగుళ్ల రాజు మాట్లా డుతూ... కొడకండ్ల గ్రామానికి చెందిన రైతు పుల్ల కిష్ట య్య వ్యవసాయ అవసరాల కోసం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శివ ఫర్టిలైజర్ దుకాణంలో యాప్ ద్వారా యూరియాను బుక్ చేసినట్లు తెలిపారు. అనం తరం దుకాణానికి వెళ్లి యూరియా ఇవ్వాలని కోరగా, గడ్డి మందు లేదా ఇతర సరుకులు కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని షాప్ యజమాని షరతులు వి ధించినట్లు పేర్కొన్నారు. రైతు తనకు కేవలం యూరి



యానే అవసరమని చెప్పినప్పటికీ, దుకాణదారు దుర్భా షలాడుతూ బెదిరించాడని తెలిపారు. అనంతరం ముగ్గు రు వ్యక్తులు రైతును దుకాణం బయటకు నెట్టివేయడం తో కిందపడిన రైతుకు చేయి విరిగినట్లు తెలిపారు. స మాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన రైతును ఆసుపత్రికి తరలించి చి కిత్స అందించినట్లు వివరించారు. ఈ ఘటనపై సం బంధిత షాప్ యజమాని, వ్యక్తులపై తక్షణమే కేసులు నమోదు చేసి, ఫర్టిలైజర్ షాప్ లైసెన్సును రద్దు చేయా లని, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని మొగుళ్ల రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొట్టేళ్ల స్వామి, గుండు అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం పంచాయతీలో డీపీఓ శ్రీలత ఆకస్మిక తనిఖీ



వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అ ధికారి శ్రీలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న శానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరి శీలించి,పంచాయతీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. శుభ్రత కార్యక్రమాలు ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సమర్థవం తంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూ చించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందే లా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇనుగాల లింగయ్య, పం చాయతీ కార్యదర్శి లక్ష్మి కలిసి జిల్లా పంచాయతీ అధి కారి శ్రీలతను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గుంటి శ్రీని వాస్,ఐలి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది బెల్లంకొండ మల్లక్క తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నియంత్రణకు టీకాలు



ధన్వాడలో శిబిరం

వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో పశువుల గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకా శిబిరం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో రైతులు,పశుపోషకులకు టీకాల అవసరంపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ చీకటి మహేష్ గౌడ్ పాల్గొని కార్యక్రమానికి సహకరించారు. మొత్తం 70 గేదెలకు, 25 గోజాతి పశువులకు టీకాలు వేశారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ అసోడా కుమారస్వామి ఆకస్మికంగా శిబిరాన్ని తనిఖీ చేసి టీకాల ప్రక్రియను పరిశీలించారు. అన్ని పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూ చించారు. టీకాలు వేయించకపోతే పాలు తగ్గడం, పశు వులు బలహీనపడటం, కాళ్లలో పుండ్లు రావడం, దూ డలు మృతి చెందడం వంటి తీవ్ర సమస్యలు ఎదురవు తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రమేష్,డాక్టర్ ధీరజ్,పశు వైద్య సిబ్బంది తుంగల రా జశేఖర్,కిషన్,సుల్తానాబేగం,పశుమిత్ర నజీమా, గోపా లమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

వాస్తవం : దౌల్తాబాద్, మార్చి 17:

వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగు నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షురాలు వీరమ్మ స్వాతి స్వామి అన్నారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామంలో హనుమాన్ దేవాలయం సమీపంలో నూతన పైపు లైన్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవి కాలంలో నీటి సమస్యలు తీవ్రంగా మారే అవకాశం ఉండటంతో ముందుగానే చర్యలు చేపట్టామని తెలిపారు. గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా ఉండేందుకు పైప్‌లైన్‌ల మరమ్మతులు, కొత్త లైన్ల ఏర్పాటు, లీకేజీల నివారణ వంటి పనులను ప్రాధాన్యంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ తాగునీరు



అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలు కూడా నీటిని ఆదా చేసుకోవాలని, అవసరానికి మించి వృధా చేయకూడదని సూచించారు. ప్రభుత్వ పథకాలతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ఇల్లంతకుంట, బోయినపల్లి, కోనరావుపేట, వేములవాడ, గంభీరావుపేట మండలాల్లో 40 ఎకరాల్లో మెగా ప్లాంటేషన్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం వంతడుపుల, అనంతారం, రేపాక, ఓబులాపూర్, బోయినపల్లి మండలం విలాసాగర్, మల్కాపూర్, మర్లపేట, కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్, వేములవాడ, గంభీరావుపేట మండలం శ్రీగాద గ్రామాల్లో మొత్తం 40 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, ఇల్లంతకుంట మండలం వంతడుపులలో మంగళవారం కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి, లాభాలు వస్తాయని తెలిపారు. ఆయిల్ పామ్ లో అంతర పంటలుగా కూరగాయలు, మొక్క జొన్న, పూల మొక్కలు ఇతర పంటలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్, ఇతర



సబ్సిడీలు ఉన్నాయని తెలిపారు. పంటకు మంచి మద్దతు ధర వస్తుందని వివరించారు. పంట ఉత్పత్తి సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతి మండలం నుంచి కొనుగోలు చేస్తారని తెలిపారు. ఒకే పంట సాగు చేయకూడదనే ఉద్దేశంతో, ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు ఇప్పటికే పీఏసీఎస్ లలో రైతులకు అవగాహన కల్పించామని, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. ఆదర్శనీయమైన రైతులు ముందుకు వస్తున్నారని, మిగతా వారు కూడా సాగు చేయాలని పిలుపు ఇచ్చారు. జిల్లాకు దగ్గరలోనే సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించ నున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ, తదితరులు, రైతులు పాల్గొన్నారు.







# పోలీసుల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం

**గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం**

**63 మంది పోలీసులకు వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ**

**విధుల్లో ఉన్న పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం**

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :

పోలీసుల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న 63 మంది పోలీసు సిబ్బందికి సుమారు 59 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సం



దర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. రాత్రి పగలు తేడా లేకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం కష్టప దుతున్న పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమా జ శ్రేయస్సు సాధ్యమవుతుందని, విధి నిర్వహణలో ఒత్తి డికి గురయ్యే పోలీసులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నరసింహులు, సీఐ రవికుమార్, ట్రాఫిక్ సీఐ మురళి, ఆర్ఎంఓ డాక్టర్ రాము, డాక్టర్ శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్లు దొడ్డి రమేష్, జీవన, రచన, శ్రీను పాల్గొన్నారు.